

Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

గురువారం, 22 ఆగష్టు 2024

పేజీలు: 05




# డబుల్ "ట్రబుల్"

- సమస్యల వలయంలో రెండు పడకల ఇళ్ళ లబ్ధిదారులు
- పారిశుధ్యం అస్తవ్యస్తం.
- విజృంభిస్తున్న దోమలు.
- రోగాల బారిన జనం.

### త్రీవంగా పారిశుధ్య సమస్య....

ఇళ్లు మంజూరైన సంతోషమే కానీ త్రీవ పారిశుధ్య సమస్యల వల్ల ఇక్కడ ఉండలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోవడం తో డ్రైనేజీ నీరు ఇళ్ళ మధ్యకు వచ్చి చేరుతోంది. అధికారులు స్పందించి మా సమ స్యలు పరిష్కరించాలి.



గుమ్మడేల్లి కొండల్

భీమ్‌గల్, ఆగస్ట్ 21, సూర్య మేజర్ న్యూస్

గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి, అందజేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్న లబ్ధిదారులు పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు భీమ్‌గల్ లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసింది. గతేడాది సెప్టెంబర్ 24 న గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన, ప్రస్తుత ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి 288 మంది లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసి, పట్టాలు అందజేశారు.

### పట్టించుకోని పురపాలక సంఘం అధికారులు

డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేశాక కొన్ని నెలలు చెత్తను,పురపాలక సంఘం కార్మికులు తీసుకెళ్ళేవారు. ఎన్నికల అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మా పరిధిలోకి రాదని పురపాలక సంఘం అధికారులు అంటున్నారని, అలాగే పక్కనే ఉన్న సంతోష్ నగర్ తండ గ్రామపంచాయితీ అధికారులు మిమల్ని మా పంచాయితీలో ఇంకా కల్పాలేదని అంటున్నారని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు వాపోతున్నారు. అధికారులు ఎవరు పట్టిం చుకోక పోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకపోవడంతో దోమల బెడద త్రీవంగా ఉందనీ, దీంతో రోగలబారిన పడుతున్నామన్నారు. ఈ విషయంపై ప్రజావాణిలో కలెక్టర్ కి పిర్యాదు చేశామని, ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి డబుల్ బెడ్ రూం కాలనిలో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

## గిరిజన (లైవ్) లంబాడీల ఐక్య వేదిక అసెంబ్లీ సెక్రటరీ గా అనిల్ కుమార్

బాన్సువాడ, ఆగష్టు 21, సూర్య మేజర్ న్యూస్

గిరిజన లంబాడి ఐక్య వేదిక బాన్సువాడ అసెంబ్లీ సెక్రటరీ గా మండలంలోని పోచారం తండా కి చెందిన అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా లైవ్ రాష్ట్ర అధ్యక్షుడు జాదవ్ రాజ్ కుమార్ ఎన్నిక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సందర్బంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ., లంబాడీల ఐక్య వేదిక బాన్సువాడ అసెంబ్లీ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే లంబాడీల హక్కుల కోసం పోరాడతానని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.



## రామారెడ్డి మండలంలో కలెక్టర్ పర్యటన.

### మండల వ్యాప్తంగా ఆకస్మికంగా తనిఖీ





కామారెడ్డి బ్యూరో, ఆగష్టు 21, సూర్య మేజర్ న్యూస్

రామారెడ్డి మండలంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటన చేసారు. ఈ సందర్బంగా గంగమ్మ వాగు వద్ద కల్వర్టు నిర్మాణం పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రామారెడ్డి గ్రామ శివారులోని గంగమ్మ వాగు వద్ద కల్వర్టు పనులను కలెక్టర్ పరిశీలించారు. కల్వర్టు నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈఈ రవి శంకర్, డిఈ జలిగామ శ్రీనివాస్, ఏఈ రవితేజను ఆదేశించారు. అలాగే కేజీబీవీ వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. రామారెడ్డిలోని కస్తూరిబా పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహం విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. కేజీబీవీలో చేపట్టిన మరమత్తు పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంటగది, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశీలించారు. వసతి గృహం మైదానంలో పిచ్చి మొక్కలు ఉండడంతో వాటిని తక్షణమే తొలగించాలని అధికారులకు సూచించారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. గత ఏడేళ్లుగా పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధిస్తున్నారని మండల విద్యాధికారి యోసేప్, వసతి గృహం ప్రత్యేక అధికారిని వనిత తెలిపారు. విద్యార్థినిలను భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగాలు సాధిస్తారని కలెక్టర్ అడిగారు. ఇంజనీర్లు, కలెక్టర్, ఎస్పీ, ఆర్మీ, ఉపాధ్యాయుడు, కానిస్టేబుల్ వంటి ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో

# భారత్ బంద్ విజయవంతం.





భీమ్‌గల్, ఆగస్ట్ 21, సూర్య మేజర్ న్యూస్

ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్ మీద ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకంగా దేశంలోని అన్ని ఎస్సి, ఎస్టీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు భీమ్‌గల్ పట్టణంలో మాల సంక్షేమ ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ., ఇది కేవలం కుట్రపూరితంగా ఎస్సీ, ఎస్టీల్లో విబేధాలు సృష్టించడానికి వర్గీకరణను తీసుకొచ్చారని ఆరోపించింది. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తాము పోరాటాలు చేస్తామని ప్రకటించింది. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన హక్కులను కాపాడుకునేందుకు తాము ముందుంటామన్నారు... షెడ్యూల్ కులాలకు అంటరితనం, వివక్ష వల్లే రిజర్వేషన్లు వచ్చాయని అంటు, వారికి క్రిమిలేయర్ ఎలా వర్తిస్తుంది అని ప్రశ్నించారు. కేంద్ర బీజేపి పార్టీ, మోది సర్కారు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగమే ఎస్సీ ఎస్టీ లో వర్గీకరణ అంశమన్నారు.ఎస్సీ ఎస్టీలను విభజించి పాలిస్తున్న బిజేపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఇదేన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తు పై తీవ్రంగా ప్రభావం చూపుతుందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎంత మంది మాలలు ఉన్నారో ఇప్పటికీ ఎవరికీ తెలియదని అటువంటి తరుణంలో రాష్ట్రంలో ఆర్డినెన్సు తెచ్చి వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీలో చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను త్రివంగా ఖండిస్తున్నామన్నారు. అసెంబ్లీఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మాలలు అండగా ఉండడం వల్లే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన విషయం మర్చిపోవద్దన్నారు. తెలంగాణా రాష్ట్రంలో మాల, మాల ఉప కులల జనాభా ఎంత ఉందో చెప్పాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సి, ఎస్టి వర్గీకరణ అంశం పై పునరాలోచన చెయ్యాలని అన్నారు. మా విజ్ఞప్తిని మన్నించి భారత్ బంద్ కి సహకరించిన అన్ని వాణిజ్యాసముదాయాలు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల, కళాశాలల వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమిడి దేవదాస్, పర్స రత్నయ్య, పర్స అనంత రావ్,కునే రమేష్,మేకల శ్రీనివాస్, బట్టు అనిల్, నందు, దౌడి సురేష్, భీమ రవీందర్, తదితరులు పాల్గొన్నారు



## రామారెడ్డి మండలంలో కలెక్టర్ పర్యటన.

### మండల వ్యాప్తంగా ఆకస్మికంగా తనిఖీ

( మొదటి పేజీ తరువాయి )





ఉన్నామని విద్యార్థినిలు చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్థీనులను గుర్తించి ప్రత్యేక బోధన చేపట్టాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు. అనంతరం రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఆస్పత్రిలో ఉన్న రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు, కాళ్ల నొప్పులు ఉన్నాయని రోగులు తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న ఇన్వార్డ్, ప్రసవ గదులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల సమైక్య మహిళలు కలెక్టర్ కు పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం కలెక్టర్ కు రాఖీ కట్టారు. గ్రామ సమైక్య సంఘ సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వ భవనం ఇవ్వాలని మహిళలు కోరారు. ప్రభుత్వ భవనం గ్రామంలో ఖాళీగా ఉంటే మండల స్థాయి అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ పిడి రామన్ రావు, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, తాసిల్దార్ సువర్ణ, ఏపీవో ధర్మారెడ్డి, కార్యదర్శులు క్రాంతి, సత్యవతి పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

బిక్కనూర్, ఆగస్టు 21, సూర్య మెజర్ న్యూస్

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల వరకు ప్రతి రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని భారాస నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో భారాస మండల పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటివరకు 35 నుంచి 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని మిగతా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు.



పెట్టుబడి సాయం కింద రైతు భరోసా సైతం ప్రతి రైతుకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ భిక్కనూర్ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ భూమి రెడ్డి, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, అంతంపల్లి సొసైటీ చైర్మన్ వలకొండ వెంకటరెడ్డి, బిక్కనూర్ సొసైటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, మాజీ సర్పంచులు తునికి వేణు, పోతిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, కట్ట కింది రవీందర్ రెడ్డి, బోండ్ల రామచంద్రం, అంబల్ల మల్లేశం, జిల్లాల రవీందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సత్తయ్య, తిప్పాపూర్ సొసైటీ మాజీ చైర్మన్ వంగెటి నర్సారెడ్డి, సొసైటీ డైరెక్టర్ జెపి వెంకట్ గౌడ్ నాయకులు ఉన్నారు.

# రాజంపేటలో రైతు నేస్తం



రాజంపేట, ఆగస్టు 22, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాధారణ బదిలీలలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుండి ఇక్కడికి వచ్చిన మండల వ్యవసాయ అధికారిని సునీత రాణి నియమితులయ్యారు. కార్యక్రమంలో మాట్లాడుతూ., ముఖ్యంగా వరి పంటలో అక్కడక్కడ మోగి పురుగు (కాండం తోల్చు పురుగు) గమనించడం జరిగింది. మోగి పురుగు గమనించిన వెంటనే కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఒక ఎకరానికి 8-10 కిలోలు లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 7-8 కిలోలు ఇసుకలో సమనంగా కలిపి సాయంత్రం వేళల్లో చల్లుకోవాలి, పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే కార్టప్ హైడ్రోక్లోరైడ్ ( 50% ) అనే మందును 2 గ్రా. ఒక లీటర్ నీటికి కలిపి పొలం అంతా సమానంగా పిచికారి చేయాలి అని అన్నారు. మొక్కజొన్న పంటలో ఆకులు ముదురు నీలి రంగులోకి మారి వడలిపోతాయి... కావున లోపం గమనించిన వెంటనే %ణాఝా% పోషక ఎరువును 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే ఎరువుల యాజమాన్యం కలుపుతీత క్రమక్రమంగా చేయడం వల్ల చీడపీడల ఉధృతి తగ్గును అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు నూతనంగా వచ్చిన వ్యవసాయ విస్తరణ అధికారులు శిల్ప, రజిత తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐ ని సన్మానం చేసిన పోలీస్ సిబ్బంది

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్ ఆగస్టు 21

మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి సాధారణ బదిలీలో భాగంగా లింగంపేట్ పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా అతనికి బుధవారం మాచారెడ్డి పోలీస్ సిబ్బంది శాలువాతో సత్కరించి సన్మానం చేసి పంపించడం జరిగింది.



# నార్మల్ డెలివరీ ల కోసం ప్రోత్సాహం..

## ♦ జిల్లా వైద్యాధికారి రాజశ్రీ ..

## ♦ ఆర్మూర్ ప్రభుత్వం ఆసుపత్రి తనిఖీ





ఆర్మూర్ ప్రతినిధి
ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీల కోసం ప్రోత్సహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి రాజశ్రీ అన్నారు. బుధవారం ఆర్మూర్ పట్టణంలోని శాస్త్రి నగర్‌లో గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వార్డులను పరిసర ప్రాంతాలను కలియ తిరిగారు. రోగుల కోసం ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్న మందుల విషయమై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించి నార్మల్ డెలివరీల జరిగే విధంగా సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. నార్మల్ డెలివరీ వల్ల తల్లి పిల్లలకు ఆరోగ్యపరంగా క్షేమంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. మున్సిపల్ సిబ్బంది తో కలిసి వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడపడితే అక్కడ చెత్త చెదరని వేయకూడదని అన్నారు. ఎవరి పరిసరాలను వారు శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన రీతిలో చికిత్సలు అందించాలని ఆదేశించారు. రోగుల పట్ల మర్యాద ఉండటం ఎంతో అవసరం అన్నారు. మందులన్నీ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రోగులు ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్మూర్ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయడానికి సిబ్బంది అందుబాటులో ఉన్నారని చెప్పారు. నూతనంగా నిజామాబాద్ జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన రాజశ్రీ ఆర్మూర్ ఆసుపత్రికి రావడంతో సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె వెంట డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ రమేష్, ఆర్మూర్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్, డాక్టర్ నాగరాజు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# క్లిష్ట ప్రసవాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

బిక్కనూర్, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్

క్లిష్టమైన ప్రసవాలు ఎదురైనప్పుడు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనురాధ వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో డెలివరీలకు సంబంధించిన రిజిస్టర్ లను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ., ముఖ్యంగా ఐ రిస్క్ డెలివరీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో 100% ప్రసవాలు అయ్యే విధంగా గర్భిణీలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి హేమిమా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.



# భారత్ బంద్ లో భాగంగా భారీ ర్యాలీ..

బోధన్, ఆగష్టు 21, సూర్య మేజర్ న్యూస్



నిజమాబాద్ జిల్లా బోధన్ లో మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. భారత్ బంద్ లో భాగంగా మాల మహానాడు నాయకులు ఏ బి సి డి లు వద్దు అని పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. వర్గీకరణ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు. అనంతరం మాల మహానాడు నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి.



సదాశివనగర్, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని బారాస నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి ప్రజాపతిని కలిసి రైతుల రుణమాఫీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని నాలుగు సింగిల్ విండోల పరిధిలోని రుణమాఫీకి అర్హత గల రైతులు 4613 మంది రైతులు ఉండగా అందులో కేవలం 1549 మందికి మాత్రమే రుణమాఫీ అయిందని సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతులందరికీ రుణమాఫీ చేస్తున్నామని ఒక పక్క ప్రకటిస్తూనే మరో పక్క కేవలం 30 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసినట్లు రికార్డులను బట్టి తెలుస్తుందన్నారు. 30% రుణమాఫీకే ప్రభుత్వం ముఖ్యమంత్రి సంబంధిత శాఖ మంత్రులు డబ్బాచారం గ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బుధవారం మండలంలోని సహకార సంఘాల నుంచి రైతుల రుణమాఫీ వివరాలు తెలుసుకుంటే పై విధంగా మాపి వచ్చిందన్నారు. మండలంలోని పద్మాజివాడి సింగిల్ విండోలో 911 మంది రైతులకు రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 269 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వచ్చిందన్నారు. అలాగే సదాశివనగర్ సింగిల్ విండో పరిధిలో ఒక వెయ్యి రెండు మంది రైతులకు రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 230 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వచ్చిందన్నారు. అడ్లూరు ఎల్లారెడ్డి సింగల్ విండో పరిధిలో 1300 మంది రైతులకు రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 544 మాత్రమే రుణమాఫీ వచ్చిందన్నారు. ఇక ఉత్తనూరు సింగిల్ విండో పరిధిలో 1400 మంది రైతులు కావలసి ఉండగా కేవలం 566మందికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. దీన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు రుణమాఫీ చేసిందో అర్థం అవుతుందన్నారు. రైతుల రుణమాఫీ విషయమై ఏవో మాట్లాడుతూ., కొన్ని పేర్లు ఆధార్ కార్డు మీద ఒకరకంగా బ్యాంకులో మరో రకంగా పేర్లు ఉండటం వల్ల కొంతమందికి మాఫీ రాలేదని వాటిని సరి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఏది ఏమైనా ప్రభుత్వం చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇతరుల మీద నిందలేసే బదులు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మండల బీసీ నాయకులు కళాలి సాయ గౌడ్, లింబాద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూరు కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు.

బీర్కూర్, ఆగష్టు 21, సూర్య మేజర్ న్యూస్

బీర్కూరు కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు రచ్చకెక్కింది. స్థానిక సంస్థల ఎలక్షన్ సమీపిస్తున్న వేళ నాయకుల బాహాబహి ఈరువర్గాలను కలవరపెడుతోంది. బీర్కూర్ మండలం కాంగ్రెస్ పార్టీలో పోచారం వర్గం మరియు ఏనుగు రవీందర్ వర్గము నువ్వా నేనా అన్నట్టు సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ఎన్నికలలో ఇటు పోచారం వర్గీయులలో ఆరే సుజిత్ రావు, రవీందర్ రెడ్డి వర్గంలో పోగు పాండు, పోటీ పడుతున్నారు. ఇది ఇలాగే సాగితే రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. ఇది ఇలా ఉంటే పోచారం కాంగ్రెస్ లో చేరినప్పటి నుండి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) బాన్సువాడ నియోజకవర్గములో అ:దపాతాళానికి చేరడం వలన పార్టీ కి నాయకులు మరియు కార్యకర్తలు లేకపోవడం తో బిఆర్ఎస్ కి భవిష్యత్తు లేకుండా పోయింది . రాబోవు స్థానిక సంస్థలు ఎలక్షన్ లో కాంగ్రెస్ కి బాజాపాకి మాత్రమే పోటీ ఉన్నందువలన వీలయినంత త్వరగా సమస్య సద్దుమనిగి అభివృద్ధి పై దృష్టి సారించాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.






## నూతన ఎస్ఐగా రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 21



మాక్లూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ గా ఎం.రాజశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ., మండలంలో శాంతి భద్రతల పరి రక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్లారెడ్డి లో ఫాగింగ్ మిషన్ తో
## దోమలను పారదోలుతున్న మున్సిపల్ సిబ్బంది.

ఎల్లారెడ్డి, ఆగస్ట్ 21, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో దోమల బెడద ఎక్కువగా వుండడం తో ఆయా వార్డ్ ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రి లో చికిస్తలు పొందుతున్నట్లు పిర్యాదులు రావడం తో బుధవారం మున్సీపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఆదేశాలతో సాయంత్రం నుండి అన్ని వార్డ్ లలో దిచక్ర వాహనం పై ఫాగింగ్ మిషన్ పెట్టుకుని తిరుగుతూ దోమలను ప్రాగింగ్ మిషన్ తో స్ప్రే చేశారు.

## సీఎం ని కలిసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 21

విదేశీ పర్యటన అనంతరం మొట్టమొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం గురించి వివరించారు. మైనార్టీల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటు వంటి కృషిని, మైనార్టీలు ఎన్నటికీ మర్చిపోరని షబ్బీర్ అలీ సీఎంతో అన్నారు. రాష్ట్ర పరిస్థితులపై క్లుప్తంగా వివరించారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి జరుగుతున్న తీరును రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు తీరును అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నప్పటికీ అమలవుతున్న హామీలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సూచన ప్ర యంగా తెలిసింది. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు.



## రూ. 7.5 లక్షలతో బ్రిడ్జి మరమ్మత్తు పనులు ప్రారంభం.
### ప్రారంభించిన డి ఈఈ వెంకటేశ్వర్లు.

నాగిరెడ్డిపేట్, ఆగస్టు,21, సూర్య మేజర్ న్యూస్.

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోగల పోచారం ప్రధాన కాలువ బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో బుధవారం బ్రిడ్జీ మరమ్మతుల పనులను ఎల్లారెడ్డి నీటిపారుదల శాఖ డీ ఈఈ వెంకటేశ్వర్లు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., 7.5 లక్షలతో బ్రిడ్జి మరమ్మత్తు ల పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పనులు నాణ్యతగా జరపాలని, నాణ్యతలో లోపం లేకుండా చూడాలని ఆయన కాంట్రాక్టర్ లక్ష్మణ్ ఠాగూర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాయమొల్ల సాయగౌడ్,నాయకులు మన్నె వెంకట్, హనుమాండ్లు,విట్టల్,నరసింహులు, రాము, శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు.



### ప్రజా పాలన దరఖాస్తులలోని
## తప్పొప్పులను సరిచేసుకునేందుకు అవకాశం
### ఎంపీడీవో గోపాల్




బిచ్కుంద, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని లబ్ధిదారులు అయినటు వంటి ప్రజా పాలన దరఖాస్తుల్లో గతంలో తప్పొప్పులు దొర్లి గృహ జ్యోతి ద్వారా లబ్ది పొందలేని వారికి మరో అవకాశంగా సరిదిద్దు కొని అవకాశం వచ్చినట్లు ఎంపీడీవో గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఆయన వెల్లడించిన వివరాల మేరకు గతంలో ప్రజా పాలన ద్వారా దరఖాస్తులు చేసుకొని గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్ పొందని లబ్ధిదారులు నేరుగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మరోమారు అవకాశంగా నమోదు ప్రక్రియను కొనసాగించుకొని లబ్ధి పొందాలని అన్నారు లబ్ధిదారులు నేరుగా తాము గతంలో ఇచ్చినటువంటి ప్రజాపాలన దరఖాస్తు రసీదు తో పాటు రేషన్ కార్డు జిరాక్స్ ప్రతి కరెంట్ బిల్లు ప్రతి ఆధార్ కార్డు లను సమర్పించి గృహజ్యోతి జీరో బిల్ ను పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు ఈ విషయమై ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా మండల పరిషత్ కార్యాలయంలో గల సిబ్బందిని సంప్రదించి లబ్ధి పొందాలని కోరారు.

## మండలంలో ఎంపీడీవో తనిఖీలు



బిచ్కుంద, ఆగస్టు 2,1 సూర్య మేజర్ న్యూస్

బిచ్కుంద మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎంపీడీవో గోపాల్ విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలను అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా గోపన్ ల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.. అనంతరం అంగన్వాడి సెంటర్ ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సేవలపై గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వ్యాక్సినేషన్ తీరును ఆరతీశారు అనంతరం శాంతాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలో భాగంగా అందిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమం తీరు పైనఆరా తీశారు. ఇతనికి కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఆయా కార్యాలయాల సిబ్బంది అయినటువంటి ఉపాధ్యాయ బృందం మరియు అంగన్వాడీ సిబ్బంది వైద్యారోగ్య సిబ్బందితోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## హెల్మెట్ ధరిస్తే సురక్షితం..అవగాహన కల్పించిన సీఐ





ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్.

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తే సురక్షితంగా ఉంటారని ఆర్మూర్ సీఐ రవికుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం ఆర్మూర్ లో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ రక్షణ మీ కుటుంబం బాగుండాలంటే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. హెల్మెట్ ఉండడంవల్ల ప్రమాదాలు జరిగితే ప్రాణాపాయం తప్పుతుందని సూచించారు. ప్రతి ఒక్కరు ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్ కొనుగోలు చేసుకోవాలని అన్నారు. నాసిరకం హెల్మెట్లు వాడితే ప్రమాద సమయంలో కింద పడ్డప్పుడు పగిలిపోయి తలకు గాయా లయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. దీంతో ఆ వ్యక్తి మతి స్థిమితం కోల్పోయే అవకాశం కూడా ఉంటుందన్నారు. మరో రెండు మూడు రోజుల్లో వాహనదారులందరూ హెల్మెట్ ధరించాలని లేనిపక్షంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వ వద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు సైతం వాహనాలు నడపకూడదని సూచించారు. వాహనాలు నడిపే వారు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు గంగాధర్, అంజమ్మ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేయాలి.

### ఎమ్మార్పీఎస్ డిమాండ్

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 21**

మాచారెడ్డి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బట్ట రమేష్ మాట్లాడుతూ ., ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు అనుకూలమైన తీర్పు ఇచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బట్ట వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపిన ఆరోగ్య మిత్ర కార్యకర్తలు

**ఎల్లారెడ్డి, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ త్రిలో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ మరియు ఆరోగ్య మిత్రలు, సమ్మె బాటలో భాగంగా బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఇలా కార్డులతో ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు... అనంతరం తమ ఉద్యోగాలు చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర సిబ్బంది సాయిబాబా, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.

### మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి

**బోధన్, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్**

లయన్స్ క్లబ్ బోధన్ సేవ వారి ఆధ్వర్యంలో మహిళ సాధికారత అను విషయంపై జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళలపై జరు గుతున్న అఘాయిత్యాలు బాధాకరమని, మహిళలపై జరిగే అఘాయిత్యాలని అరికట్టే విధంగా ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తెచ్చి నిందితులకు తక్షణమే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజేత కళాశాల డైరెక్టర్ అంజన దేవి, లయన్స్ ప్రతినిధులు బాల గంగాధర్, పాండు రంగా రావు, పాపా రావు తదితరులు పాల్గొన్నారు.




## రైతులందరికీ రుణమాఫీ చేయాలి..

### నేడు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు..

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి.

**ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్.** రైతుల వ్యతిరేకిగా మారిన కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో భారత రాష్ట్ర సమితి తరపున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆరోపిం చారు. నిరసన కార్యక్రమాల్లో రైతులతో పాటు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా నిరసన..

### మాలల ర్యాలీ.. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం




**ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్.** ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, బిఎస్పి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సుప్రీం కోర్టు తీర్పుకు నిరసనగా చేపట్టిన భారత్ బంద్ ఆర్మూర్ ప్రాంతంలో పాక్షికంగా జరిగింది. ఈ సందర్భంగా ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ అంగరి ప్రదీప్ మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు భారత రాజ్యాంగ వ్యతిరేకమని మనువాద మోడీ ప్రభుత్వం తీర్పని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలపై తీర్పుల పేర్కొన్న క్రిమిలేయర్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికీ బిజెపి కొట్టిన రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వానికి మాలల సత్తా ఏంటో చూపుతామని హెచ్చరించారు. అనంతరం.,,, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మూగ ప్రభాకర్ మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణ క్రిమిలేయర్ అంటూ రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం దళితుల మధ్య చర్చి పెట్టడం మానుకోవాలన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం దళిత వ్యతిరేక చర్యలకు పాల్పడడం శోచనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రంగా దళితులను ఏకతాటిపైకి తీసుకువచ్చి మనువాద ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కోమన్ పల్లి రాజన్న, కొంతం మురళి, శెట్టిపల్లి నారాయణ, టీచర్ పెద్ద భోజన్న, కోటేశ్వరరావు, మనోరబాద్ గంగాధర్, భక్తుల లింగం, మాజీ సర్పంచులు మధువర్మ ప్రదీప్, దయానంద్, వివిధ గ్రామాల మాల యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుందలో సెంట్రల్ లైటింగ్ పనులను

### ప్రారంభించిన అధికారులు నాయకులు



**బిచ్కుంద, ఆగస్టు 21, సూర్య మేజర్ న్యూస్**

బిచ్కుంద మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉవ్విళ్ళు ఊరిస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులు ఎట్టకేలకు బుధవారం స్థానిక అధికారులు కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. ఈ పనుల ప్రక్రియలో భాగంగా ముందస్తుగా బిచ్కుంద మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున అప్ప సెట్కార్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ఆర్ అండ్ బి అధికారులు మరియు కాంట్రాక్టర్ల పర్యవేక్షణలో లాంచనంగా డ్రైనేజీ పనుల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించారు. జుక్కల్ నియోజకవర్గం లోని ఇప్పటివరకు ఏ మండలంలోనూ సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ లేని కారణంగాను రోడ్డు విస్తరణ సైతం లేకుండా ఇరుకీరుకైన రోడ్లతో ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సెంట్రల్ లైటింగ్ ప్రతిపాదనలకుగను పలు దఫాలుగా నిధులు మంజూరైనప్పటికీ నేటి వరకు పెండింగ్లో ఉండి గత అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభంలో హడావుడితనంతో రోడ్లను మురికి కాల్వలను అడ్డదిడ్డంగా అస్తవ్యస్తంగా తవ్వేసి వదిలివేయడంతో అటు ప్రయాణికులు మరియు దుకాణ సముదాయాల వారు స్థానిక ప్రజలు నానా నరకయాతన అనుభవించారు. కానీ తాజాగా ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులలో భాగంగా ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా సెంట్రల్ లైటింగ్ ప్రక్రియకు అనుబంధంగా ఏర్పాటు చేయాల్సిన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి ముందస్తుగా డ్రైనేజీ పనులకు అధికారులు కాంట్రాక్టర్లు శ్రీకారం చుట్టారు. సుమారు 12 కోట్ల నిధుల నిర్మాణ వ్యయంతో చేపట్టబోయే సెంట్రల్ లైటింగ్ తో కూడిన రోడ్డు విస్తరణ పనులను స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి కూత వేటు దూరం నుంచి మొదలుకొని హరిజన వాడ వరకు నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జునప్ప షెట్కార్ తెలిపారు ఈ రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ ప్రక్రియకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికార సిబ్బంది, గుత్తేదారు లతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకుల తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా,

**బిక్కనూర్, ఆగస్టు 21 సూర్య మెజర్ న్యూస్** : రైతు రుణమాఫీ పై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నేడు గురువారం మండల కేంద్రంతో పాటు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గంప గోవర్ధన్ చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం. ఇప్పటివరకు 30% రైతు రుణమాఫీ కూడా చేయలేదని ప్రభుత్వం మెడలు వంచి 100% రుణం మాఫీ అయ్యేవరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ చేపట్టే ఈ ధర్నాలో పార్టీ కార్యకర్తలు నాయకులు, ప్రజాప్రతినిధులు రైతులందరిని పెద్ద ఎత్తున ధర్నాకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.